RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM aksharaprakasam@gmaiil.com

అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper

సంపుటి : 15 సంచిక : 313 అక్టోబర్ 2 శుక్రవారం 2026 ప్రకాశం పేజీలు : 4 వెల - 2

ప్రభుత్వ విధానాలను మార్చి పేదలకు సేవ చేయటమే నా బాధ్యత



బాపట్ల జిల్లా, అక్టోబర్ 1 : కూటమి ప్రభుత్వం వచ్చాక 28వ సారి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు (గురువారం) పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఆపై అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. 'నేను కూడా బటన్ నొక్కొచ్చు.. కానీ సీఎం అంటే ప్రజల మధ్య ఉండాలని వచ్చాను' అని తెలిపారు. తన దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని అన్నారు. ప్రభుత్వ విధానాలను మార్చి పేదలకు సేవ చేయటమే తన బాధ్యతగా చెప్పుకొచ్చారు. ప్రతి నెలా నాలుగుసార్లు ప్రజల వద్దకు వస్తున్నట్లు తెలిపారు. భూసమస్యల పరిష్కారం ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని సీఎం తెలిపారు. 2024 లో 54 శాతం ఓట్లు.. 94 శాతం సీట్లు ఇవ్వటం ద్వారా చరిత్ర సృష్టించారని అన్నారు. 'మీరు చేసిన పనికి ప్రతిపక్షం లేకుండా పోయింది. మీ మీద కోపంతో అసెంబ్లీకి రాకుండా అలిగాడు' అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. కూటమి గ్రాఫ్ పెరుగుతోందని.. ప్రతిపక్షం గ్రాఫ్ పడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. కూటమి వచ్చాక ఆర్థిక ఇబ్బందులున్నా.. అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని చెప్పారు. ఏపీ ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్న సమయంలో ప్రజలు వేసిన ఓటు వేసి కూటమిని గెలిపించారన్నారు. ఇప్పటికి రూ. 76 వేల కోట్లు పింఛన్ల ద్వారా ప్రజలకు అందజేశామని వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పైలట్ మచ్చార్ ధైర్యసాహసాలు దేశానికి గర్వకారణం

అక్టోబర్ 1 : ఫ్లైదుబాయ్ విమానంలో దుండగుడి చేతిలో గాయపడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ కుటుంబంతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మాట్లాడారు. మచ్చార్ భార్య, తల్లిదండ్రులను ఆయన పలకరించారు. ఈ సందర్భంగా మచ్చార్ ధైర్యసాహసా లను ప్రధాని కొనియాడారు. 'దుండగుడి చేతిలో గాయపడినా.. మచ్చార్ తన ప్రాణాలకు తెగించి పోరాడారు. శరీరం రక్తమోడుతున్నా దుండగుడితో పోరాడు తూనే కాక్‌పిట్ డోర్ తెరిచారు. దీంతో విమాన ప్రయా ణికులు, సిబ్బంది లోపలికి రావడానికి వీలు కలిగింది. తర్వాత వారంతా ఆ దుండగుడిని అదుపులోకి తీసుకు న్నారు. లేకపోతే పరిస్థితి చాలా భయంకరంగా ఉండేది. విమానయాన చరిత్రలో మరో ఘోరం జరిగి ఉండేది. ఆ సమయంలో మచార్ చూపిన ధైర్యం, తెగువ అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన వల్లే 174 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారి కుటుంబాల్లో ఆయన సంతోషం నింపారు' అని మోదీ పేర్కొన్నారు. దుండగుడితో పోరాడుతూ గాయపడిన మచ్చార్‌కు అవసరమైన సాయం అంతా చేస్తామని మోదీ భరోసా ఇచ్చారు. కాగా.. అంతకుముందు కూడా మచ్చార్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు చేశారు.

తెగుళ్ల బారిన వరి పంట.. ఆందోళనలో మాడుగుల రైతులు

- వర్షాభావానికి తోడు దోమకాటు, పాచి తెగుళ్లతో దెబ్బతింటున్న పంటలు
- పెట్టుబడులు పెట్టినా ప్రయోజనం లేదంటున్న అన్నదాతలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించి సలహాలు ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి

వి.మాడుగుల, అక్షర ప్రకాశం : మాడుగుల మండలంలో వరి రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు పంటలను ఆశిస్తున్న వివిధ తెగుళ్లు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సరైన వర్షాలు లేక మండలంలో సాధారణంగా సాగయ్యే భూముల్లో 60 శాతానికి పైగా సాగుకు దూరమైనట్లు రైతులు చెబుతున్నారు. మిగిలిన భూముల్లో ఎంతో కష్టపడి సాగు చేసిన వరి పంట కూడా తెగుళ్ల బారిన పడటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని దొర్లగోటివాడతో పాటు పలు గ్రామాల్లో సుమారు రెండు నెలల క్రితం నాటిన వరి పంటకు దోమకాటు, పాచి తెగులు, పొడమచ్చలు వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. దీంతో పంట ఎర్రబడటంతో పాటు ఎదుగుదల తగ్గిపోయి, కొన్ని ప్రాంతాల్లో కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. పంటను రక్షించుకునేందుకు అప్పులు చేసి ఖరీదైన పురుగుమందులు కొనుగోలు చేసి పిచికారీ చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కనిపించడం లేదని రైతులు బర్ల నాగేష్, చీర కొండలరావు, నంబర్ నాయుడు, శీర ముసలి నాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికందకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని, అప్పుల భారం పెరుగుతోందని రైతులు వాపోతున్నారు. కొందరు రైతులు కుటుంబ పోషణ కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

రగ్బీ పోటీల్లో సత్తా చాటిన పిఠాపురం భాష్యం విద్యార్థులు.. రాష్ట్ర స్థాయికి 4 గురు విద్యార్థులు ఎంపిక

పిఠాపురం, అక్షర ప్రకాశం : పట్టణంలోని భాష్యం ఇ.ఎం హై స్కూల్ - పిఠాపురం విద్యార్థులు క్రీడా రంగంలో మరో మైలురాయిని అధిగమించారు. ఏ.పి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన తూర్పు గోదావరి జిల్లా స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీల్లో భాష్యం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజేతలు:- అండర్-19: జి. శివ నాగ దుర్గ, జి. నవీన్- అండర్-18: ఎం. తాతాజీ- అండర్-14:

జి. నిఖిల్

- గర్ల్ అండర్14, - టీ.భావన, - అండర్ -17, - K. విద్యా స్వరూప

ఈ విజయం పట్ల భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంత రావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఈస్ట్-1 జెడ్.ఇ.ఓ గోవిందరాజు, ఈస్ట్-4 జెడ్.ఇ.ఓ పి. వేణు ప్రత్యేకంగా అభినందించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని దీవించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అంజి రెడ్డి, హెచ్.ఎం అరుణ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పి.ఇ.టి కృష్ణార్జున్ చక్కటి శిక్షణతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు, కోచ్ కు భాష్యం స్కూల్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రాష్ట్రాన్ని నంబర్-1 స్థానంలో నిలపాలన్న లక్ష్యసాధన దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారు. ప్రత్తిపాటి.

- జగన్.. వైసీపీనేతల విషప్రచారం నమ్మితే.. కోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే
- సుస్థిర ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితం.

అక్షర ప్రకాశం : దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మున్ముందు స్థాయిలో నిలబెట్టడానికి శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నా రని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం ఆయన నియోజకవర్గంలో పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత చిలకలూరి పేట మండలం కోమటినేనివారిపాలెం, పల్లెపండుగ 3.0లో భాగంగా కోమటినేని వారిపాలెంలో రూ.2.05 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం కోమటినే నివారి పాలెం, గంగన్నపాలెం, నాదెండ్ల మండల కేంద్రాల్లోరూ.75 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, సామాజిక భవనానికి భూమిపూజ చేశారు.

ప్రజలు మంచిని గుర్తించి.. విషప్రచారానికి దూరంగా ఉండాలి..

కూటమిప్రభుత్వం తమకు చేస్తున్న మంచిని, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని, జగన్.. వైసీపీ నేతల విషప్రచారానికి దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు వయసును, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా పడుతున్న కష్టం తమకోసమేననే సత్యాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల సుపరిపాలనకు ప్రధాని మోదీ తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఈ కలయిక ఇలానే కొనసాగాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. సుస్థిర, సమర్థ ప్రభుత్వం సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే ప్రజలు, రాష్ట్రం సురక్షితంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గట్టా హేమ, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పిల్లి కోటేశ్వరరావు, మన్నం శివయ్య, అరిగేలా కోటి, ఉమామహేశ్వర రావు, కుమార్, పిచ్చయ్య, మామిల్లపల్లి చందు, నల్లమోతు హరిబాబు, పూర్ణయ్య, సూరి బాబు, వేముల పల్లి బసవయ్య, వెంకటేశ్వర్లు, వేములపల్లి శరత్, అనిల్, వెంకయ్య, టీడీపీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సేవా సంకల్ప్ అభియాన్‌లో పాల్గొన్న ప్రత్తిపాటి

- విదార్థులకు పెద బాలశిక్ష పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అక్షర ప్రకాశం : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోన్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణం లోని 7వ వార్డులో స్థానిక బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి ఆయన స్థానిక మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు పెదబాలశిక్ష

మరియు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వర రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర ప్రకాశం
శుక్రవారం 2 - 10 - 2026

వెదుల్లపల్లి గ్రామ పంచాయతీ లో అక్రమంగా వాటర్ ట్యాక్స్ వసూళ్ల పరంపర

- పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు...

- జల్ జీవన్ మిషన్ (జీజీవీ) మంజూరు చేసిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారు!

బాపట్ల, అక్షర ప్రకాశం : RTI ACT ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం 20% వాటర్ ాూశ ను గత నాలుగు సంవత్సరాలుగా వసూలు చేస్తున్నాము అని పంచాయతీ కార్యదర్శి అంగీకరించారు.. బాపట్ల మండలం వెదుల్లపల్లి గ్రామ పంచాయతీలో కార్యదర్శి మరియు మాజీ సర్పంచ్ (కుంచాల గోవిందమ్మ) గారు గ్రామ ప్రజల వద్ద నుండి వసూలు చేసిన 80లక్షల రూపాయలు పైగా (గ్రామ ప్రజల అంచనా ప్రకారం) తాగునీటి సరఫరా లేకపోయినా గత నాలుగు ఆర్థిక సంవత్సరాలుగా (2023-24, 2024-25, 2025-26, 2026-27) వాటర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా లేకపోయినా ఏ ప్రాతిపదికన పన్ను వసూలు చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వసూలు చేసిన వాటర్ ట్యాక్స్ మొత్తాన్ని ఏ పనులకు ఖర్చు చేశారనే వివరాలు కోరుతూ ఒక వ్యక్తి సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) కింద దరఖాస్తు చేసుకున్నారు. దానికి సమాధానంగా కార్యదర్శి గారు ఒక ాను= మెయింటినెన్స్ అంటూ ప్రతి సంవత్సరం 20% TAX వసూలు చేస్తున్నాము అని అంగీకరించారు. OHSR WATER TANK చాలా వరకు గ్రామ పంచాయతీ ప్రజలకు అందుబాటులో లేదు. అందుబాటులో లేని దాని కోసం ఇంతకు అంత amount ఖర్చు చేయడం ఒక హాస్య స్పదంగ ఉన్నది..... వీరు మరమ్మతులు అంటూ వసూలు చేసిన ఖఎశీబత్ ద్వారా ఇటువంటి ఞ్వతీ ట్యాంక్ లను మరో రెండు కొత్త వాటిని నిర్మించవచునని తెలుస్తున్నది. దీనిపై సమాధానం కోరితే నేను రాజీనామా చేశాను అని సర్పంచ్, నేను బదిలీ ఆయనని కార్యదర్శి సమాధానం చెపుతున్నారు..... వీరు వసూలు చేసిన ాూశ మరియు వీరి యొక్క సమాధానం, పంచాయతీ లో ఏ ఒక్క రికార్డు సరిగ్గా లేకపోవటం మరియు నమోదు కాని వారికి డెత్ and ‹sYï certificate మంజూరు చేయడం ఇటువంటి తప్పులు చేయడం సర్వసాధారణం అయినది దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కి సంబంధించినది రికార్డులు ఆఫీస్ లో లేకుండా బదిలీ అయిన కార్యదర్శి వద్ద ఉండటం గమనార్హం.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టాప్ త్రీలో ఎమ్మెల్యే నల్లమిల్లి

రంగంపేట, అక్షర ప్రకాశం : రెండు నెలల పాటు చాణక్య స్ట్రాటజీస్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ (మంగళగిరి) మొదటి స్థానంలో నిలవగా, (నెల్లూరు రూరల్) కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ద్వితీయ స్థానం సాధించగా, ఉప ముఖ్యమంత్రి (పిఠాపురం) శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ మూడో స్థానం సాధించారు. మంత్రి నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) నాలుగో స్థానంలో నిలవగా, జిల్లాల వారీగా ఉభయగోదావరి జిల్లాలలో 19 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటవ స్థానం పిఠాపురం (జనసేన) శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్, రెండవ స్థానం రాజమండ్రి రూరల్ (తెలుగుదేశం) గోరంట్ల బుచ్చయ్య చౌదరి, 3వ స్థానంలో అనపర్తి నియోజకవర్గం (బిజెపి) శాసనసభ్యులుశ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎంపికయ్యారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనపర్తి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి ప్రదాత ఉ డైనమిక్ లీడర్ శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి మండల ప్రజానీకం, కార్యకర్తలు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ సర్వేలో 59.4% అనపర్తి నియోజకవర్గం ప్రజలు ఎన్డీఏ కూటమికే మద్దతు అని వెల్లడైందని సర్వే వెల్లడించింది. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో అనపర్తి ఆత్మ కమిటీ చైర్మన్ ఎలుగుబంటి సత్తిబాబు, డైరెక్టర్ ఉప్పలపాటి బుల్లిదొర, రంగంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉద్దరి ద్రావు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల గోవిందు,రంగంపేట మాజీ పీహెచ్సీ కమిటీ చైర్మన్ నీలపాల త్రిమూర్తులు, అడబాల వెంకటరావు, అమ్మిరాజు మాస్టారు (చిన్న), నియోజకవర్గంలోని కూటమిపార్టీ నాయకులు ఆర్ నాగు, యానాల కొండయ్య, వెలమర్తి సుధాకర్, మోదుకూరి గోపాలకృష్ణ, మద్దిపూడి సత్తిబాబు కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రవి

పిఠాపురం, అక్షర ప్రకాశం : న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలని అందుకోసం రక్షణ చట్టం చేసి అమలు చేయాలని పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రవి కోరారు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు పోలీసుల నుండి రక్షణ కల్పించాలని, న్యాయవాదుల పైన పోలీసుల వేధింపులు ఆపాలని, బెజవాడ న్యాయవాదులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని పెద్ద ఎత్తున న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయవాదులపై చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడం దారుణం అన్నారు. సెప్టెంబర్ 29న బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శాంతియుతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించేందుకు ర్యాలీగా వెళుతున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. ఆ సమయంలో మహిళా న్యాయవాదుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. పోలీసులు చట్టనిర్దేశించిన పద్ధతిలో వ్యవహరించకుండా ర్యాలీని అడ్డుకునే పేరుతో దుర్మార్గంగా వ్యవహరించారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ నిరసన తెలియజేసే హక్కును కలిగి ఉన్నారని పోలీసులు గుర్తించాలన్నారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు గాంధీ జయంతి వేడుకలు

రాచర్ల, అక్షర ప్రకాశం : మార్కాపురం జిల్లా రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీఆధ్వర్యంలో ముందస్తు గాంధీ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఎల్. రామనాయక్‌ల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ హాజరయ్యారు.

అక్షర ప్రకాశం

శుక్రవారం 2 - 10 - 2026

చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నరసరావుపేట డీఎస్పీ వార్షిక తనిఖీలు

- రికార్డుల నిర్వహణ, స్టేషన్ పర్యవేక్షణలో అదరగొట్టిన CI రమేష్ బృందం -డీఎస్పీ ఎం. హనుమంతరావు ప్రశంసలు

చిలకలూరిపేట, అక్షర ప్రకాశం : చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు వార్షిక తనిఖీలు (Annual Inspection) నిర్వహించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, అత్యంత క్రమపద్ధతిలో నిర్వహిస్తున్న సిఐ పి. రమేష్ మరియు ఆయన సిబ్బంది పనితీరుపై డీఎస్పీ తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యుత్తమ సేవలందించిన సిఐ బృందానికి రివార్డులు అందించాల్సిందిగా జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.

ముఖ్యమైన అంశాలు:

మహిళా పోలీసుల చురుకుదనం:

పట్టణంలోని ప్రతి వార్డుకు ఒక కానిస్టేబుల్‌ను అడాప్ట్ చేసినట్లు తెలిపారు. 25 మంది మహిళా పోలీసుల పనితీరును పరిశీలించిన డీఎస్పీ, వార్డుల వారీగా రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, ఓటర్ల వివరాలు మరియు పాఠశాలల సమాచారాన్ని పక్కాగా రికార్డుల్లో నమోదు చేయడాన్ని కొనియాడారు.

460 సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ:

పట్టణంలో ఇప్పటికే 460 సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయని, వీటి ఆధారంగా ఇటీవల జరిగిన 4-5 కేసులను త్వరితగతిన ఛేదించి రికవరీ చేశామని వెల్లడించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద రోడ్డు వైపు చూసేలా కనీసం రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు & బహిరంగ మద్యపానంపై ఉక్కుపాదం:

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు సీఐలు, ఎస్సైలు రోడ్లపై ఉండి ట్రాఫిక్ అవగాహన, హెల్మెట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. రాత్రి 10 గంటలకు వైన్ షాపులు, 12 గంటలకు బార్లు మూసివేసేలా చర్యలు తీసుకుంటున్నామని, బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై కేసులు నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు.

గంజాయిపై కఠిన చర్యలు & ఎన్నికల తనిఖీలు:

గంజాయి విక్రయాలు, వాడకంపై ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇప్పటికే 60 సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు పూర్తి చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

బిసి రిజర్వేషన్ల పై వైసిపి గొడ్డలి పోటు

- డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి, అక్షర ప్రకాశం : అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేయడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల వారికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కల్పించిన బీసీ రిజర్వేషన్ లపై తన వైసిపి చేత గొడ్డలి పోటు వేయించారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.

బిసి రిజర్వేషన్ చారిత్రాత్మకం

అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా వెనుకబాటుకు గురైన వర్గాల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ, రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో బీసీ వర్గాలకు 34% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెం. 105 మరియు 1065 లను జారీ చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని కొనియా డారు. దీని వలన బీసీ వర్గాలకు రాజకీయ సాధికారత దక్కుతుందని, తద్వారా బీసీలు మోసే స్థాయి నుండి కూర్చునే స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని కొనియాడారు.

బిసిల పక్షాన న్యాయ పోరాటం

బీసీ నాయకత్వాల ఎదుగుదలను అస్సలు సమర్ధించని జగన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీ లకు కల్పించిన 34% రిజర్వేషన్లను చూసి ఓర్చుకోలేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తన మనుషుల చేత కోర్టులో కేసు వేయించి, వాటిని రద్దు చేయించడం దుర్మార్గమైన చర్యగా ఆరోపించారు. బీసీల పక్షపాతిగా కీర్తిని గడించిన సియం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బీసీల న్యాయపరమైన రిజర్వేషన్లను కాపాడటానికి గౌరవ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి 34% రిజర్వేషన్ల అమలు చేయడానికి కృషి చేస్తారని తెలిపారు.

బిసి నాయకత్వాలను అణచివేసిన వైసిపి

అయిదు సంవత్సరాల వైసిపి అరాచక పాలనలో వెనుకబడిన వర్గాల పైన ఎన్ని దాడులు జరిగినా కనీసం స్పందన చూపని జగన్ రెడ్డి, తన నైజానికి తగ్గట్టుగా ఎంతోమంది బీసీ నాయకులను అతి కిరాతకంగా అంతమొందించి, బీసీ నాయకత్వాలను అణచివేశాడని ఆరోపించారు. ఇదే క్రమంలో ఇప్పుడు చంద్రబాబు నాయుడు సర్కార్ బీసీ లకు కల్పించిన 34% రిజర్వేషన్లను అడ్డుకోవడానికి అతి భారీ కుట్ర చేశాడని ఆరోపించారు. తన పాలనాకాలంలో సరైన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లనే నాడు బీసీ రిజర్వేషన్లు 24% శాతానికి కుదించబడి, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16,000 వేల మంది బీసీ లు సర్పంచ్, ఎంపిటీసి, జెడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్, ఛైర్మన్ మరియు మేయర్ వంటి పదవులకు ప్రతినిధులు కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

పెద్దఎత్తున సంక్షేమం అందిస్తోన్న ఏకైక నాయకుడు చంద్రబాబే: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్షర ప్రకాశం : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా అండగా ఉంటానన్న మాటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడ్డారని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసాతో పాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని, విశ్వాసాన్ని నింపుతున్నారని తెలిపారు. గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 13, 17 వార్డులతో పాటు, చిలకలూరిపేట మండలం కోమటినేని వారి పాలెం, గంగన్న పాలెం, నాదెండ్ల మండల కేంద్రంలో పేదలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎంతటి ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. ఏపీని ప్రపంచం గర్వించేలా నంబర్ 1గా నిలపడమే లక్ష్యంగా సీఎం శ్రమిస్తున్నారని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో, అభివృద్ధి పథకాల అమలులో ఏపీ దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి అనేది భూతద్దంలో వెతికినా కనిపించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, నియోజకవర్గ అబ్జర్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,